

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు'

తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | శుక్రవారం 16 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 26 | పేజీలు : 04, వెల రూ.2

సీఈసీని రక్షించేందుకే ఇదంతా: అభిజిత్ దీప్కే

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ
- ఎన్నికల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని అభిజిత్ దీప్కే విమర్శ
- ప్రభుత్వానిది 'ఒకే దేశం, ఒకే పార్టీ' నినాదమని విమర్శలు
- నటుడు ప్రకాశ్ రాజ్, ఇతర నేతలతో కలిసి దీప్కే మీడియా సమావేశం



ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేత అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) మిగతా 2లో

పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యం

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం
- భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి
- ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి
- చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్



భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని మిగతా 2లో

ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్‌తో సీజేపీ చేతులు కలిపారు



- వైసీపీ-సీజేపీ బంధంపై మాధవ్ విమర్శలు.. జగన్‌తో చేతులు కలపడంపై ప్రశ్నలు
- వైసీపీ-సీజేపీ బంధంపై బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఘాటుగా స్పందించారు.
- ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్‌తో సీజేపీ చేతులు కలిపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ-సీజేపీ బంధంపై బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఘాటుగా స్పందించారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్‌తో సీజేపీ చేతులు కలిపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి వ్యతిరేక పోరాటం, ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ నినాదాలు చేసే సీజేపీ.. అవినీతి ఆరోపణలకు మిగతా 2లో

- సంపద సృష్టికర్తలకు సహకారం
- సంపద సృష్టిలో ది పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర
- పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా
- పెట్టుబడులకు తెలంగాణ అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.
- సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు సహకారం అందించేందుకు కృషిచేస్తానని స్పష్టం చేశారు.
- హైటెక్స్‌లో జరుగుతున్న సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్-2026 రెండో రోజు గురువారంనాటి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.
- పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు గార్డియన్‌గా ఉంటా



పెట్టుబడులకు తెలంగాణ అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు సహకారం అందించేందుకు కృషిచేస్తానని స్పష్టం చేశారు. హైటెక్స్‌లో జరుగుతున్న సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్-2026 రెండో రోజు గురువారంనాటి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికర్తలకు మిగతా 2లో

మోదీతో విభేదాలున్నా.. దేశం జోలికొస్తే ఊరుకోం!



- ప్రధాని నరేంద్ర మోదీపై తరచూ విమర్శలు చేసే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పొలిటికల్ సర్‌ప్రైజ్ ఇచ్చారు.
- ఎలాన్ మస్క్ విషయంలో మాత్రం దేశ సార్వభౌమాధికారాన్ని ముందుకు తెచ్చారు.
- భారత్ ప్రధాని గురించి మాట్లాడే హక్కు.. ఇక్కడి వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం మస్క్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

ప్రధాని నరేంద్ర మోదీపై తరచూ విమర్శలు చేసే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పొలిటికల్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎలాన్ మస్క్ విషయంలో మాత్రం దేశ సార్వభౌమాధికారాన్ని ముందుకు తెచ్చారు. భారత్ ప్రధాని గురించి మాట్లాడే హక్కు.. ఇక్కడి వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం మస్క్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన మిగతా 2లో

తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో 24/7 అందుబాటులో ఉండటం తప్పనిసరి

ఎక్కడా పోటీ లేకుండా ఉండకూడదు: సజ్జల

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు అత్యంత కీలక బాధ్యత తీసుకుని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలోనే ఉండి పార్టీ అభ్యర్థులకు అన్ని విధాలా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు
- పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-కోఆర్డినేషన్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శులు--కోఆర్డినేషన్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు, నామినేషన్లకు సంబంధించిన ప్రక్రియకు చాలా తక్కువ సమయం ఇస్తున్నారని సజ్జల అన్నారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు అత్యంత కీలక బాధ్యత తీసుకుని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలోనే ఉండి పార్టీ అభ్యర్థులకు అన్ని విధాలా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మిగతా 2లో

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం



- కరెంట్ కోతలు.. అధికారులపై నెపమా
- రేవంత్: హరీశ్ రావు
- బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మిగతా 2లో

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్.. మహిళల భాగస్వామ్యం కీలకం

వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమైనది

- పున్నమిఘాట్‌లో జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు.
- విజయవాడకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని.. కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం లభించిందన్నారు.
- దుర్గాదేవి ఉత్సవాల నేపథ్యంలో పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో భాగంగా 'లఖ్‌పతి దీదీ' మేళాను నిర్వహించడం ఒక విశేషమైన కలయికగా భావిస్తున్నట్లు తెలిపారు.



పున్నమిఘాట్‌లో జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. విజయవాడకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని.. కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే మిగతా 2లో

అబ్దుల్ కలాం జయంతి.. వైఎస్ జగన్ నివాళి



- వైఎస్ జగన్‌కు అభిజిత్ దీప్కే ధన్యవాదాలు
- దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి. కలాం జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నివాళి అర్పించారు.
- దేశ రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం అని ప్రశంసలు కురిపించారు.

దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి. కలాం జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నివాళి అర్పించారు. దేశ రాష్ట్రపతి పదవిని అలంకరించిన మిగతా 2లో

- సరస్ మేళా.. ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి
- మహిళా శక్తికి వేదికగా సరస్ మేళా-2026
- మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది
- విజయవాడలో సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి, సీఎం
- మహిళాశక్తికి రాష్ట్రపతి ముర్ము స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు
- గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు తేవడమే మేళా ఉద్దేశం
- డ్వాక్రా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని వెల్లడి
- త్వరలో డ్వాక్రా సంఘాల టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు కావాలన్న సీఎం
- గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు స్వయం ఏపీ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.
- మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

గ్రామీణ మహిళల ఉత్పత్తులకు 'స్వయం ఏపీ' బ్రాండ్

ఉపాధి కేంద్రాలుగా గ్రామాలు



గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు స్వయం ఏపీ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల మిగతా 2లో

అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవిద్దాం



- అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులర్పించారు.
- రామేశ్వరంలోని ఒక నిరాడంబర కుటుంబం నుంచి ఎదిగి, భారతదేశపు అత్యంత గౌరవనీయమైన శాస్త్రీయ నాయకులలో ఒకరిగా ప్రజల ఆరాధ్య రాష్ట్రపతిగా నిలిచిన దార్శనిక శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందామని అన్నారు.

అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. రామేశ్వరంలోని మిగతా 2లో

సీఈసీని రక్షించేందుకే ఇదంతా: అభిజిత్ దీప్కే

జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ వనరులను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు, నిరసనకారులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని గురువారం ఆరోపించారు.ఢిల్లీలో నటుడు ప్రకాశ్ రాజ్, మరో నేత నేహా బోరాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిజిత్ దీప్కే మాట్లాడారు. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. "ఒక్క జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటం కోసం ఢిల్లీ యువత వీధుల్లో పోరాడుతుంటే వారిని ఈడ్చుకెళుతున్నారు. సొంత పౌరుల మీదనే ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. సీఈసీని రక్షించడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు?" అని దీప్కే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్నికల కమిషన్ తీరును, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమేనని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి సహాయం చేస్తున్నారని ప్రజలు ఎందుకు అనుమానించకూడదని ప్రశ్నించారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించిందని దీప్కే సంచలన ఆరోపణ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించబడిన కొందరు వ్యక్తులను తాను కలిశానని ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని ఉపయోగించి జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతోందని విమర్శించారు.ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనేది కేవలం ఒక నినాదం మాత్రమేనని, దాని వెనుక ఉన్న అసలు అజెండా 'ఒకే దేశం, ఒకే పార్టీ' అని దీప్కే విమర్శించారు. దమ్ముంటే దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాలని ఆయన ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. అంతర్జాతీయ సమాజం ఏమనుకుంటుందోనని ప్రధని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, అజింక్యా షిండే నిరసన చేపట్టారు. పోలీస్ బారికేడ్లను దాటి నినాదాలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై కేసు నమోదు చేసి, దాస్, రంకాలను జ్యుడీషియల్ కస్టడీకి పంపి తీహార్ జైలుకు తరలించారు. అజింక్యా షిండేను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు సీజేపీ లీగల్ టీం హెడ్ రత్నా సింగ్ తెలిపారు. తమ నేతల అరెస్టులను, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని సీజేపీ స్పష్టం చేసింది.

పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యం

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు."అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం" అని పీయూష్ గోయల్ వివరించారు.ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందంపై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తవుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ఇంకా పరిష్కారం కాని కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.టారిఫ్ సమస్యలు, ఇతర అడ్డంకులను తొలగించి, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో 2025 ప్రారంభం నుంచి భారత్, అమెరికా మధ్య ఈ చర్చలు సాగుతున్నాయి. గతంలో అమెరికా విధించిన సుంకాలు, హెచ్1బీ వీసా ఫీజుల పెంపు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్‌పై ఆంక్షల వంటి పరిణామాలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిన నేపథ్యంలో, తాజా పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్‌తో సీజేపీ చేతులు కలిపారు

సంబంధించి ఈడీ, సీబీఐ కేసులను ఎదుర్కొంటున్న జగన్‌తో చేతులు కలపడంతో అసలు అజెండా స్పష్టమవుతోందంటూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు. నాడు మత విద్వేషంతో తన పాలనలో రాష్ట్రంలోని దేవాలయాల విధ్వంసం, రథ దగ్ధం, విగ్రహాల శిరచ్ఛేదాలను, దేవాలయాల ఆస్తుల ఆక్రమణలను, మత మార్పిడులను జగన్ ప్రోత్సహించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని మండిపడ్డారు. నేడు రాజకీయ లబ్ధి కోసం దేశ విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలిపి తన నిజ స్వరూపాన్ని బట్టబయలు చేశాని వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలనలో ప్రతిపక్షాల హక్కులు, రాజకీయ స్వేచ్ఛకు ఎదురైన సవాళ్లను, ప్రజలు పడిన ఇబ్బందులను, అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని మాధవ్ అన్నారు. శాంతియుత నిరసన ప్రజాస్వామ్య హక్కు అని... కానీ హింస, రాళ్లదాడులు, పోలీసులపై దాడులు, మహిళల పట్ల అనుచిత ప్రవర్తన, భద్రతా సిబ్బందిపై దాడులకు ప్రజాస్వామ్యంలో చోటులేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే పోలీసుల చర్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం మాజీ సీఎంకు బాధ్యతాయుతమైన వైఖరి కాదని అన్నారు.అవినీతి వ్యతిరేక పోరాటమని చెప్పుకునే జఫ్తూ, అవినీతి కేసులను ఎదుర్కొంటున్న జగన్‌తో కలిసి పనిచేయడం వారి నినాదాలకు, ఆచరణకు మధ్య ఉన్న వైరుధ్యాన్ని స్పష్టం చేస్తోందని బీజేపీ ఏపీ చీఫ్ అన్నారు. ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అస్థిరత, విధ్వంసాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులతో కలిసి జగన్ సాగిస్తున్న రాజకీయ ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని.. తగిన సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా తీర్పును వెల్లడిస్తారని ఎక్స్‌లో మాధవ్ పోస్ట్ చేశారు.

మోదీతో విభేదాలున్నా.. దేశం జోలికొస్తే ఊరుకోం!

ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి అనుమతులు ఆలస్యమవుతున్నాయంటూ మస్క్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో.. దేశ వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించేది భారతదేశమేనని ఒవైసీ కుండబద్దలు కొట్టారు. విదేశీయులు వచ్చి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీతో తనకు అనేక అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ, ప్రధాని స్థానాన్ని అగౌరవపర్చడం, దేశ గౌరవానికి భంగం కలిగితే మాత్రం సహించబోనని అన్నారు.అంతేకాదు.. ప్రపంచంలోనే చౌక ధరకు ఇంటర్నెట్ లభించేది భారత్‌లోనని గుర్తు చేశారాయన. దేశంలో టెలికాం రంగానికి సంబంధించిన నిర్ణయాలు భారత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాలని, విదేశీ వ్యాపారవేత్తల ఒత్తిడికి తలొగ్గకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే భారత్‌ను రష్యా చమురు కొనొద్దని చెబుతున్న అమెరికా.. అక్కడి నుంచి డీజిల్ కొంటున్న విషయాన్ని ప్రస్తావించారు. భారత్ కూడా తన ప్రయోజనాలే ముఖ్యంగా భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. భారతదేశ వనరులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించేది ఈ దేశమేనని.. విదేశీ పారిశ్రామికవేత్తలు భారత్ విధానాలను శాసించే పరిస్థితి ఉండకూడదని అన్నారాయన. రాజకీయ విభేదాలు ఉన్నా దేశ గౌరవం, రాజ్యాంగబద్ధమైన పదవుల విషయంలో రాజీ పడకూడదన్న ఆయన వైఖరి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అబ్దుల్ కలాం జయంతి.. వైఎస్ జగన్ నివాళి

ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం అని ప్రశంసలు కురిపించారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..'విద్యతోనే వ్యక్తి ఎదుగుదల, యువశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన గొప్ప దార్శనికుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం. శాస్త్రవేత్తగా విశిష్ట సేవలందించి, దేశ రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అంటూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. కలాం జయంతి సందర్భంగా నివాళులు' అని పోస్టు చేశారు.సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల అక్రమ అరెస్ట్‌లను వ్యతిరేకించినందుకు, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు. అభిజిత్ ఎక్స్ వేదికగా వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. సీజేపీ నేతల అరెస్ట్‌పై స్పందించారు. ఎక్స్ వేదికగా వైఎస్ జగన్.. ఎన్నికల ప్రక్రియలో లోపాలను సరిదిద్దాలి. ముందస్తు చర్యలతోనే మెరుగైన పరిష్కారం. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాలి. అరెస్టులతో సమస్య పరిష్కారం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. సీజేపీ నేతల అరెస్ట్‌పై స్పందించారు.

అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవిద్దాం

ఒక నిరాడంబర కుటుంబం నుంచి ఎదిగి, భారతదేశపు అత్యంత గౌరవనీయమైన శాస్త్రీయ నాయకులలో ఒకరిగా ప్రజల ఆరాధ్య రాష్ట్రపతిగా నిలిచిన దార్శనిక శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందామని అన్నారు. ఆయన ప్రస్థానం విద్య, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం శక్తికి నిదర్శనమన్నారు. ఒక యువ వార్తాపత్రిక పంపిణీదారుడిగా పనిచేయడం నుంచి భారతదేశపు స్వదేశీ ఎస్ఎల్వి-××× ప్రయోగ వాహనం అభివృద్ధికి నాయకత్వం వహించారన్నారు. అగ్ని, పృథ్వీ క్షిపణి కార్యక్రమాలను ముందుకు నడిపించారన్నారు. పోఖ్రాన్-×× కు సహకరించారని, టెక్నాలజీ విజన్ 2020కి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఆయన తన జీవితాన్ని భారతదేశపు శాస్త్రీయ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, అభివృద్ధి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడానికి అంకితం చేశారని చెప్పుకొచ్చారు.సామాన్యమైన ప్రారంభాలు గొప్ప ఆశయాలకు పరిమితి కాదని ఆయన జీవితం గుర్తు చేస్తుందని పవన్ అన్నారు. ఎదురుదెబ్బలు నేర్చుకోవడానికి అవకాశాలుగా మారగలవని, జ్ఞానాన్ని నిజాయితీ, వినయం, సమాజ సేవతో మేళవించడంలోనే నిజమైన విజయం ఉందనడానికి ఆయన జీవితమే ఉదహరణగా చెప్పుకొచ్చారు. అభివృద్ధి చెందిన భారత్‌పై ఆయనకున్న దార్శనికత, ప్రతి పౌరునికి, యువతకు, ఒక లక్ష్యంతో కలలు కనడానికి, పట్టుదలతో పనిచేయడానికి, దేశ నిర్మాణానికి దోహదపడటానికి ఒక పిలుపుగా నిలుస్తుందని అన్నారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్, ఫ్యూర్, రేర్ అనే మడు విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వాటి గురించి సవివరంగా భట్టి విక్రమార్క తెలిపారు. మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించే వారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కూడా వారితో కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు స్వాగతం పలికిన భట్టి విక్రమార్క వ్యాపారాలు విస్తరించుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు సహకరించాలని కోరారు.రాబోయే రోజుల్లో అచ్చంపేటను పర్యాటక జంక్షన్‌గా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ప లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు మన్ననూ రు వద్ద ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలి కారు. స్థానిక నిరంజన్‌షావలి దర్గా, లింగమయ్య ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. మన్ననూరులోని అంబేద్కర్, గద్దర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్‌లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫల కాలను ప్రారంభించారు. అనంతరం మన్ననూరు పురుగులగుట్ట వద్ద రూ.53.84కోట్ల వ్యయంతో నిర్మించనున్న 220/33కేవీ సబ్ స్టేషన్, అమ్రాబా ద్ నుంచి మద్దిమడుగు వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు, పదర మండలం రాయలగండి లో చెన్నకేశవస్వామి ఆలయం వద్ద రూ.50లక్షల తో రాజగోపుర నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాలను ప్రారంభించారు.

గ్రామీణ మహిళల ఉత్పత్తులకు 'స్వయం ఏపీ' బ్రాండ్

లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దు తామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని కొనియాడారు. సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు. జాతీయ సరస్ మేళాలో 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని సీఎం తెలిపారు. ఇది కేవలం 14 రోజులపాటు జరిగే ప్రదర్శన కాదని, గ్రామీణ మహిళల ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయాన్ని పెంచడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల మహిళలు తమ అనుభవాలను పంచుకోవడంతోపాటు విజయగాథలను తెలుసుకోవాలని, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

రూ.69 వేల కోట్ల టర్నోవర్‌తో డ్వాక్రా సంఘాలు

ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు, 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సంఘాల ద్వారా రూ.69 వేల కోట్ల టర్నోవర్ నమోదవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు 3.5 కోట్ల మందికి చేరుతున్నాయని వివరించారు. గతంలో వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు సంపద సృష్టించే దిశగా అడుగులు వేశారని గుర్తుచేశారు. నిన్నటి వరకు పొదుపు సంఘాలుగా ఉన్న ఎస్ హెచ్ జీలు నేడు వ్యాపార సంస్థలుగా ఎదుగుతున్నాయని.. భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాలని సీఎం ఆకాంక్షించారు. మహిళలు ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా స్వయం ఏపీ పేరుతో మార్కెటింగ్ చేస్తామని తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ మార్కెట్ల నుంచి ప్రపంచ మార్కెట్ల వరకు మహిళల ఉత్పత్తులు చేరేలా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కున్నప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించడం, వారి ఆలోచనలకు విలువ ఇవ్వడం, కలలను సాకారం చేసుకునేందుకు అవసరమైన అవకాశాలు, సహకారం అందించడం సమాజ బాధ్యత అని అన్నారు.

ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలి

సంక్షేమ పథకాలతో మహిళలకు భరోసా కల్పిస్తూనే, ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం పథకంతో పిల్లల చదువుకు అండగా నిలుస్తున్నామని, దీపం పథకంతో మహిళల ఖర్చులను తగ్గిస్తున్నామని చెప్పారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 100 కోట్ల ప్రయాణాలు చేశారని వెల్లడించారు. మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు సహా పలు ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం నుంచి అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక చిన్న ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. మహిళల భద్రత, ఆత్మగౌరవం, సాధికారతకు ప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఇంట్లోని ప్రతి మహిళను ప్రోత్సహించాలని, వారి కలలు నిజం చేసుకునేందుకు కుటుంబ సభ్యులు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రగవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, అనిత తదితరులు హాజరయ్యారు.విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం.సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు.

తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో 24/7 అందుబాటులో ఉండటం తప్పనిసరి

పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-కోఆర్డినేషన్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శులు--కోఆర్డినేషన్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు, నామినేషన్లకు సంబంధించిన ప్రక్రియకు చాలా తక్కువ సమయం ఇస్తున్నారని సజ్జల అన్నారు. ఈ పరిస్థితుల్లో ఒక పని తర్వాత మరో పని చేసే అవకాశం లేకుండా, అభ్యర్థుల ఎంపిక, పత్రాల సిద్ధత, నామినేషన్లు, ప్రచారం అన్నీ సమాంతరంగా జరగాల్సి వస్తోందని చెప్పారు.పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పినట్లుగా, ఎక్కడా వైఎ

స్థానిక ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

జిల్లాలో 11.35 లక్షల మంది ఓటర్లు.. 467 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు



పుట్టపర్తి, దరువు న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పాక్షికంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సంసిద్ధత, నిబంధనలు, భద్రతా ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో మొత్తం 11,35,917 మంది ఓటర్లు ఉన్నారని, గతంలో స్పెషల్ రివిజన్ కోసం రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితా ఆధారంగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రచార పోస్టర్లను తొలగిస్తున్నామన్నారు. సభలు, ప్రచార కార్యక్రమాలకు సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని, ప్రతిపాదన సమయంలో అభ్యర్థితో పాటు మరొకరు మాత్రమే ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో లౌడ్‌స్పీకర్ల వినియోగం నిషిద్ధమని, ప్రచార సమయాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఓటర్లకు నగదు లేదా ఇతర ప్రలోభాలు చూపడం, అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద వీడియోగ్రఫీ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా, మున్సిపల్ స్థాయిలో మీడియా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 467 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ల ప్రక్రియను ఆర్డీవోలు, ఎంపీడీవోలు పర్యవేక్షిస్తున్నారని, వార్డుల విభజనను పంచాయతీ అధికారులు చేపడుతున్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, మీడియా సహకరించాలని కలెక్టర్, ఎస్పీ కోరారు. సమావేశంలో డీఆర్వో కొండయ్య, జెడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్య, డీఎఫ్‌వో చక్రపాణి పాల్గొన్నారు.

ప్రాంతీయ స్థాయి సీబీఆర్ఎన్ పోటీల్లో తమిళనాడు ఎస్‌డీఆర్ఎఫ్ విజయం

కొండపావులూరు, దరువు న్యూస్: దక్షిణ, దక్షిణ మధ్య జోన్ల ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల కోసం కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి సీబీఆర్ఎన్ (జడీ=చీ) పోటీల్లో తమిళనాడు ఎస్‌డీఆర్ఎఫ్ జట్టు విజేతగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఎస్‌డీఆర్ఎఫ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అక్టోబర్ 12 నుంచి 15వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి. రసాయన, జీవ, రేడియోలాజికల్, అణు సంబంధిత ప్రమాదాల సమయంలో సమర్థవంతంగా స్పందించడం, విపత్తుల నిర్వహణలో బృందాల నైపుణ్యాలను పెంపొందించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశం. గురువారం సాయంత్రం 10వ బెటాలియన్



ఎన్‌డీఆర్ఎఫ్ ప్రాంగణంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సీహెచ్. శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు 10వ బెటాలియన్ కమాండెంట్ వి.వి.ఎన్. ప్రసన్న కుమార్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడీఎం) జాయింట్ డైరెక్టర్ కల్నల్ పి.ఎన్. రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, విపత్తుల సమయంలో వేగంగా స్పందించడం, సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టడంలో ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సామర్థ్యాలను ప్రదర్శించేందుకు ఈ పోటీలు చక్కని వేదికగా నిలిచాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల బృందాల మధ్య సమన్వయం, అనుభవాల మార్పిడి, ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్‌ను అభినందించారు. అనంతరం విజేత తమిళనాడు ఎస్‌డీఆర్ఎఫ్, రన్నరప్ ఆంధ్రప్రదేశ్ ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు ట్రోఫీలు, పతకాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విపత్తుల సమయంలో ఉపయోగించే పరికరాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు.

మేయర్ అభ్యర్థి కోసం కలిసికట్టుగా పనిచేస్తాం

అనంతపురం, అక్టోబర్ 15, దరువు న్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఏ పార్టీ వారికి ఇచ్చినా.. కలిసికట్టుగా పనిచేస్తామని ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దేవేంద్రప్ప తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి అర్బన్ టిడిపి కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు దేవేంద్రప్ప, అర్బన్ నియోజకవర్గానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. మేయర్ అభ్యర్థి ఎంపికపై కూడా పార్టీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థి ఎవరన్నది ఇవాళ రాత్రి లేదా శుక్రవారానికి స్పష్టత వస్తుందని చెప్పారు. ఏ పార్టీ అభ్యర్థికి మేయర్ పదవి వచ్చినా అంతా కలిసికట్టుగా పనిచేస్తామని మేయర్ తో పాటు 62కు 62 డివిజన్లలోనూ గెలుస్తామని అన్నారు. గతంలో లాగా అరాచకాలతో ఎన్నికలు జరగమని.. నిష్పక్షపాతంగా ఉంటాయన్నారు. పోలీసులపై



కూడా ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. తాము అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చామని ఎన్నికల్లో ఇవే అంశాలని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. వైసిపి ఇప్పటికే ఓటమి భయంతో తమకు రక్షణ కావాలని కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. మూడు పార్టీల నాయకులు కలిసి అభ్యర్థులు ఎంపిక పై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. మేయర్ తో పాటు 62 డివిజన్లలో ఎవరెవరు పోటీ చేయాలన్న దానిపై ఇప్పటికే ఒక స్పష్టత వచ్చిందన్నారు. మా మూడు పార్టీలలో ఎవరికి మేయర్ స్థానాన్ని కేటాయించినా అందరం కలిసికట్టుగానే పని చేస్తామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి చేశాం కాబట్టి.. కచ్చితంగా భారీ విజయం సాధిస్తామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కంటే నగరంలో మేయర్ స్థానానికి ఈసారి ఎక్కువ మెజారిటీ ఉంటుందన్నారు. గతంలో వారు ఎన్నికలను ఎలా నిర్వహించారో అందరూ చూశారన్నారు. కనీసం ఏజెంట్లు కూడా లేకుండా పోలింగ్ బూత్ లలో ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. ఈసారి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా రాష్ట్రంతో పాటు అనంతపురం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని.. 25 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు కూడా వచ్చాయన్నారు. తాము చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటు అడుగుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ.. బీజేపీ, జనసేన, టిడిపి పార్టీలు సమిష్టిగా నిర్ణయం తీసుకున్న తర్వాతనే అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. వందకు వంద శాతం విజయం సాధించే వారికే స్థానాలు ఉంటాయన్నారు. ఎవరికి టికెట్లు వచ్చినా అందరం సమిష్టిగా పని చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం అరాచక పాలన పోవాలన్న ఉద్దేశంతో గత ఎన్నికల్లో 94శాతం స్ట్రైక్ రేటుతో విజయాన్ని అందించారన్నారు. ఈసారి వందకు వందశాతం స్ట్రైక్ రేట్ ఉంటుందన్నారు. అసలు వైసీపీ అనే రాజకీయ పార్టీ ఉండకూడదన్న విధంగా ప్రజల తీర్పు ఉంటుందని పూల నాగరాజు పేర్కొన్నారు.

పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలకు సత్వర పరిష్కారం


రెండు రోజుల్లో 75 పెన్షన్, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ

అనంతపురం, దరువు న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యమని ఏపీ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్) శాంతి ప్రియ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఉద్యోగ విరమణ చేసిన వారి సమస్యలను పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. శాంతి



ప్రియ మాట్లాడుతూ, రెండు రోజుల అదాలత్‌లో 75 పెన్షన్ అథరైజేషన్లు, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ చేయడంతో పాటు పెన్షన్, జీపీఎఫ్, సీఎఫ్ఎంఎస్‌కు సంబంధించిన 160 ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రెసిడ్యువల్ బ్యాలెన్స్‌ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వివరించారు. పెన్షనర్లు, ఉద్యోగులు ఏజీ కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా జిల్లాలోనే సమస్యలు పరిష్కరించడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, జిల్లా ట్రెజరీ అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

స్థానిక సమరం షురూ: మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల



–అక్టోబర్ 28న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు పోలింగ్; 30న ఫలితాలు

–నవంబర్ 3న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు; 5న కౌంటింగ

కొత్తచెరువు, దరువు న్యూస్: రాష్ట్రంలో స్థానిక సంస్థల సమరానికి నగారా మోగింది. మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియ తేదీలను అధికారికంగా ప్రకటించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల వివరాలు: పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి అక్టోబర్ 14న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, అక్టోబర్ 16 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు నామినేషన్లను అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు దాఖలు చేసుకోవచ్చు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 21 మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు నిర్దేశించారు. ఎన్నికల ప్రచారం అక్టోబర్ 26తో ముగియనుండగా, అక్టోబర్ 28న ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అనంతరం అక్టోబర్ 30న ఉదయం 8:00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వివరాలు: గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 19న వెలువడనుంది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ అక్టోబర్ 21న మొదలై 23న ముగుస్తుంది. ఉపసంహరణకు అక్టోబర్ 27 వరకు అవకాశం కల్పించారు. నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనున్నారు. ఏదైనా కేంద్రంలో రీ-పోలింగ్ అవసరమైతే నవంబర్ 4న చేపడతారు. నవంబర్ 5న ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో అన్ని రాజకీయ పక్షాలు తమ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దృష్టి సారించాయి. స్థానిక పోరులో పైచేయి సాధించేందుకు ప్రధాన పార్టీలన్నీ సమాయత్తమవుతున్నాయి.

మేయర్ స్థానంతో పాటు అధిక వార్డులను కైవసం చేసుకుంటాం



అనంతపురం, అక్టోబర్ 15, దరువు న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో నగర మేయర్ స్థానంతోపాటు అత్యధిక కార్పొరేటర్ స్థానాలు కైవసం చేసుకుంటామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు లింగన్న, విజయ్ కుమార్, విశ్వనాథ్ లతోపాటు పలువురు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వారికి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున టీడీపీ నేతలు వైసీపీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. నగరంలో కూటమి పాలనలో దౌర్జన్యాలు, అరాచకాలతో విసిగి పోయి టీడీపీ నుండి ఆ పార్టీ నేతలు బయటకు వస్తున్నారన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం, ఒక్క పింఛన్ కూడా రెండున్నరేళ్లలో ఇవ్వకపోవడం, నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తుండటం, సరైన గుర్తింపు ఇవ్వకపోవడం వంటి అనేక అంశాలలో నచ్చని టీడీపీ నేతలు వైసీపీలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, రామ్మూర్తి, లిఖిత, శ్రీలేఖ, రామలింగమ్మ, ఈశ్వరమ్మ, రాములమ్మ, లలిత, ఉమా పుష్ప తదితరులు వైసీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, సీనియర్ నాయకుల లింగాల రమేష్, బెస్త తిరుపాల్, సాకే చిరంజీవి, హుస్సేన్, శ్రీనివాసులు, గుజ్జుల రామంజి, స్టూడియో బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

ధర్మవరం, దరువు న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లకు గురువారం కౌన్సెలింగ్



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ధర్మవరం ప్రాంతంలో డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల అక్రమాలు లేదా బెదిరింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ధర్మవరం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి 25 కుటుంబాలు



పుట్టపర్తి, దరువు న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాదరణ ఉన్న సమర్థులకే టీడీపీ టికెట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన వైసీపీ నాయకులు, యువకులు సుమారు 25 కుటుంబాల వారు గురువారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో యువ నాయకుడు సతీష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో ఇస్లావత్ శ్రీరామ్ నాయక్, అంగడి గోపాల్ నాయక్, కణావత్ చంద్ర నాయక్, ఎల్. గోపాల్ నాయక్, భీముడు నాయక్, తిరుపాల్ నాయక్, హనుమంతు నాయక్, లక్ష్మా నాయక్, చెన్నయ్య నాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతి నిలయంలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న



-శ్రీసత్యసాయి బాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు.. వేద యజ్ఞాన్ని వీక్షించిన సినీ తారలు

పుట్టపర్తి, దరువు న్యూస్: పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరుగుతున్న నవరాత్రి-దసరా వేడుకల సందర్భంగా ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గురువారం సందర్శించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సన్నిధిలో ప్రణమిల్లి, పవిత్ర భజన మందిరంలో కొంతసేపు గడిపారు. వేద పురుష సప్తాహ జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలను వీక్షించారు.శ్రీసత్యసాయి హయ్యర్ సెకండరీ స్కూల్ పూర్వ విద్యార్థి అయిన విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా తన విద్యార్థి దశలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గతంలో యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని వేద మంత్రాలను జపించిన అనుభవాలను స్మరించుకున్నారు.రష్మిక మందన్నకు పుట్టపర్తి సందర్శన ఇదే తొలిసారి. భగవాన్ పవిత్ర క్షేత్రాన్ని దర్శించాలన్న తన చిరకాల కోరిక నెరవేరిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఆశ్రమంలోని ప్రశాంత వాతావరణం, వేద మంత్రాల నినాదాలు, హారతి తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా తరలివచ్చిన భక్తులతో ప్రశాంతి నిలయంలో దసరా వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

ఎన్నికల కోడ్‌తో ఉచిత డిఫెన్స్ శిక్షణ వాయిదా

ధర్మవరం, దరువు న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో ధర్మవరం నియోజకవర్గ యువతకు ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ ఉద్యోగాల కోసం నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంది.మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో తిరుపతికి చెందిన ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి చెందిన 100 మంది యువతను ఎంపిక చేసి శిక్షణ అందించాలనేది లక్ష్యం.ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ ఉద్యోగాలకు సిద్ధమయ్యే యువతకు శారీరక దారుఢ్యం, రాత పరీక్షలు, శారీరక సామర్థ్య పరీక్షలు, ఎంపిక ప్రక్రియపై అవగాహన కల్పించనున్నారు. ఆర్థిక ఇబ్బందులు యువత లక్ష్యాలకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది.అర్హత, ఆసక్తి ఉన్న యువత శిక్షణకు సంబంధించిన తదుపరి ప్రకటన కోసం వేచి ఉండాలని సూచించింది.వివరాలకు: మల్లికార్జున -- 7998256789, నరేంద్ర -- 9490442576.

పెద్దమ్మతల్లి,కన్యకా పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణ





దరువు న్యూస్ యాడికి,: మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో పెద్దమ్మ తల్లి దసరా ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, 5 రోజు పెద్దమ్మ తల్లి, కన్యకా పరమేశ్వరి అమ్మవారు తెల్లవారుజామున ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.

నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, దరువు న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గురువారం పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా



జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.మున్సిపాలిటీలోని 1 నుంచి 12వ వార్డులకు సంబంధించిన నామినేషన్లను సాయినగర్ బైపాస్ రోడ్డు సమీపంలోని చినపల్లి హైస్కూల్‌లో, 13 నుంచి 28వ వార్డులకు సంబంధించిన నామినేషన్లను ఎనుములపల్లిలోని బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో స్వీకరించనున్నారు. చైర్మన్ పదవికి సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కూడా ఈ కేంద్రాల్లోనే నిర్వహించనున్నారు.ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు కేటాయించిన కేంద్రాల్లో నిర్ణీత సమయంలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లు దాఖలు చేయాలని అధికారులు సూచించారు. ఈ పరిశీలనలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఎన్‌హెచ్-44 విస్తరణతో ప్రయాణం సులభతరం

శ్రీ సత్యసాయి జిల్లాలో 77 కి.మీ. మేర ఆరు లేన్ల రహదారి.. ఇరువైపులా సర్వీస్ రోడ్లు

పుట్టపర్తి, దరువు న్యూస్: జాతీయ రహదారి-44 విస్తరణలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో 77 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మించనున్నట్లు కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కర్నూలు నుంచి కోడుకొండ వరకు మొత్తం 243 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ప్రస్తుతం వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ దశలో ఉందన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. హైవే నిర్మాణంతో స్థానిక రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిధిలో రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టులో భాగంగా ఒక ప్రధాన వంతెన, 23 చిన్న వంతెనలు, 22 వాహన అండర్-



పాస్‌లు, 11 తేలికపాటి వాహన అండర్‌పాస్‌లు, ఆరు ఫ్లైఓవర్లు, రెండు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు నిర్మించనున్నట్లు తెలిపారు.విద్యుత్ లైన్లు, నీటి పైప్‌లైన్లు, కేబుళ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తామన్నారు.ఈ రహదారికి అవసరమైన 60 మీటర్ల వెడల్పు భూమిని 2006--07లోనే సేకరించినందున కొత్తగా భూసేకరణ అవసరం లేదని కలెక్టర్ స్పష్టం



చేశారు.రహదారి పరిధిలో అక్రమ ఆక్రమణలు గుర్తిస్తే చట్టప్రకారం తొలగిస్తామన్నారు. డీపీఆర్ పూర్తయ్యేందుకు ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టవచ్చని, అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రహదారి భద్రత, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

మాతా శిశు మరణాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

పుట్టపర్తి దరువు న్యూస్: జిల్లాలో ప్రసవ సమయంలో తల్లి మరణించకూడదని, జన్మించిన శిశువు మృత్యువాత పడకూడదని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం సూచించారు.మాతా శిశు మరణాల నివారణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వైద్యులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.గర్భధారణ సమయంలో, ప్రసవానంతరం ఆశా, ఆరోగ్య కార్యకర్తలు తప్పనిసరిగా గృహ సందర్శనలు చేపట్టాలని, గర్భిణులకు అవసరమైన పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేయించాలని తెలిపారు. సాధారణ ప్రసవం జరిగిన అరగంటలోపు శిశువుకు తల్లిపాలు పట్టించాలని, తద్వారా శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. నవజాత శిశువుల సంరక్షణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ నెలలో జిల్లాలో ఒక మాతృ మరణం, ఎనిమిది శిశు మరణాలు సంభవించినట్లు సమావేశంలో వెల్లడించారు.భవిష్యత్తులో ఇటువంటి మరణాలను నివారించేందుకు వైద్య, ఆరోగ్య, ఐసీడీఎస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీకాంతి, డీపీహెచ్ఎన్ఓ వీరమ్మ, గైనకాలజిస్ట్ శ్రీలత, డాక్టర్ రేణుకాదేవి, సీడీపీఓ గాయత్రి, 108



కోఆర్డినేటర్ ప్రసాద్, పీహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకే ఎన్నికల ప్రక్రియ

అనంతపురం, అక్టోబర్ 15, దరువు న్యూస్ : నిన్న అక్టోబర్ 14న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలపై షెడ్యూల్ విడుదల అయిందని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినదని, ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో నిష్పక్ష పాతంగా చేపట్టాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, మండల ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఎఆర్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెండవ సాధారణ ఎన్నికలు ఎంపిటిసి, జడ్పీటీసీ - 2026కి సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు మాత్రమే ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, సొంతంగా నిర్ణయాలు, ఊహలకు తావు ఇవ్వరాదని ఆర్ఓ, ఎఆర్ఓలను ఉద్దేశించి అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలు, రూల్‌బుక్‌ను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఎన్నికలు చట్టబద్ధమైన ప్రక్రియ కాబట్టి అధికారులు తమ వ్యక్తిగత అభిప్రాయాలు, సాధారణ అవగాహన లేదా గత ఎన్నికల అనుభవాల ఆధారంగా కొత్త విధానాలు అమలు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని సంబంధిత రూల్‌బుక్, సర్క్యులర్లు, అధికారిక మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు ముందుగా రూల్‌బుక్‌ను పూర్తిగా చదివి, సందేహాలు వచ్చినప్పుడు అందులోని సూచనలు పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి రిటర్నింగ్ అధికారి తన పరిధిలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, తుది బాధ్యత కూడా సంబంధిత అధికారిదేనని పేర్కొన్నారు. మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒకే అధికారికి ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ బాధ్యతలు కేటాయించబడితే, ఒకే రోజున రెండు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేసి విధుల పునర్విభజన చేస్తామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు అందరూ పని చేయాలని, చాలా మంది ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉంటారని సమర్థవంతంగా



నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలపై అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ సిఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడిన అధికారులు పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.